PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 336 సోమవారం, జూన్ 29 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

## జులై 15 నుంచి ఉద్యోగుల ఆరోగ్య పథకం

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) జులై 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. పథకం అమలుకు వారంలోగా సమగ్రమైన మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్(ఈహెచ్‌సీటీ) తొలి సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు అధ్యక్షతన సెక్రటేరియట్?లో శనివారం నిర్వహించారు. ఇందులో సభ్యులైన వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ, పెన్షనర్ల, ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు పలు సీఎస్‌కు ఈ స్కీంపై సూచనలు చేశారు.అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలి : గతంలో ఏదైనా ట్రీట్‌మెంట్‌కు గరిష్ఠంగా రూ.2 లక్షలు చెల్లించేవారని, దాన్ని ఒకసారి చికిత్సకు కనీసం రూ.5 లక్షలిచ్చేలా మార్చాలని కోరారు. క్యాన్సర్‌లో వచ్చిన కొత్త రకాలను ఈ స్కీంలో చేర్చాలని, ఆయుర్వేద చికిత్సలకు కూడా వర్తింపజేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గతంలో 1885 వ్యాధులకు పథకాన్ని వర్తింపజేశారని, 514 ఆసుపత్రుల్లో అమలైంది. ఈసారి ఆ సంఖ్యను పెంచాలని మరి కొందరు నాయకులు కోరారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులను పథకం కిందకు తీసుకురావాలన్నారు.15 రోజుల్లో నగదు చెల్లించేలా చూడాలి : చికిత్స పూర్తయిన తర్వాత 15 రోజుల్లో నగదును ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లించకుంటే గతంలో మాదిరిగా పథకం నీరుగారిపోతుందని తెలిపారు. వివిధ సూచనలు, ప్రతిపాదనలతో వినతి పత్రాలను అందించారు. ఈ నెలాఖరుకు పదవీ విరమణ పొందుతున్న సీఎస్‌ను సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ఈహెచ్‌ఎస్ కోసం ఒక్కరి నుంచి మాత్రమే ప్రీమియం సొమ్ము వసూలు చేస్తారు.గత నెలలో దంపతులిద్దరి నుంచి చందా వసూలు చేసినందున అదనంగా మినహాయించిన దాన్ని తిరిగి చెల్లించేలా ఆదేశాలు జారీ చేస్తారు.వారం రోజుల్లోగా ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు, ట్రస్ట్ సభ్యులతో మీటింగ్? నిర్వహిస్తారు.



## నాకు చావంటే భయం లేదు



**బంగ్లాదేశ్:** తీవ్ర రాజకీయ సంక్షోభం ఏర్పడి తన స్వదేశాన్ని వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదే తాను బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లిపోతానని ప్రకటించారు. తమ పార్టీ అవామీ లీగ్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక శక్తి అని పేర్కొన్నారు. మైనారిటీలపై జరిగిన ఎలాంటి దాడి అయినా బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంపై దాడితో సమానమని స్పష్టం చేశారు. ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షేక్ హసీనా మేరకు వ్యాఖ్యానించారు. తాను బంగ్లాకు తిరిగి వెళ్లడమనేది వ్యక్తిగత ఆశయానికి సంబంధించిన విషయం కాదన్నారు షేక్ హసీనా. అధికారం కోసం తాను రాజకీయాలు చేయలేదని చెప్పారు. బంగ్లాదేశ్ ప్రజల సంక్షేమం కోసమే రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు. ప్రేరేపిత ప్రక్రియలో భాగంగా తనపై న్యాయవ్యవస్థను రాజకీయ ప్రతీకార సాధనంగా వాడుకున్నారని ఆరోపించారు.

## పశ్చిమ్‌బెంగాల్ స్ఫూర్తిగా తెలంగాణలోనూ పోరాడాలి



**హైదరాబాద్ :** మూడు రోజుల పర్యటన నిమిత్తం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌సిన్హా హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం రంగా రెడ్డి గ్రామీణ జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పోరాడాలి : రాష్ట్రంలో విపక్షంలో ఉన్న బీజేపీ ప్రజాపోరాటాలు చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌సిన్హా సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పోరాడాలన్నారు. ప్రజాసేవ, పోరాటాల ద్వారానే అధికారంలోకి రాగలుగుతా మని వెల్లడించారు. పార్టీని అధికారంలోకి తెస్తానని ప్రతి కార్యకర్త సంకల్పం తీసుకోవాలని సూచించారు. పశ్చిమ్‌బెంగాల్‌లో కార్యకర్తల సంకల్పం వల్లే ఘనవిజయం సాధించామని చెప్పారు. బెంగాల్ స్ఫూర్తిగా తెలంగాణలోనూ పోరాడాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు."ఏక్ భారత్‌– శ్రేష్ట్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ బెంగాల్ స్ఫూర్తిగా తెలంగాణలోనూ కృషి చేస్తున్నారు. త్వరలో తెలంగాణలోనూ కాషాయజెండా ఎగరాలి. డబుల్ ఇంజినీర్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది. లోక్‌సభలో 2 సీట్లతో ప్రారంభమైన బీజేపీ ఇప్పుడు అప్రతిహతంగా సాగుతోంది. తెలంగాణ ఏర్పాటు కోసం సుష్మాస్వరాజ్ ఎంతో పోరాడారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ వల్లే తెలంగాణ కల సాకారమైంది"

## పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి




**అమరావతి:** జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమంలోనే తన క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు సీఎం చంద్రబాబు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు.పిల్లలను ఎత్తుకుని చంద్రబాబు కొంతసేపు ఆడించారు. వారి ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులుతో సీఎం మాట్లాడారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళ్తున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు.


## కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు

- నల్గొండలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- తెలంగాణ సాధిస్తే ఆ త్యాగాన్ని టీఆర్‌ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకున్నారని విమర్శ
- మాజీ సీఎం కేసీఆర్‌పై ఆగ్రహం



**నల్గొండ జిల్లా:** వందల మంది చేసి త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే ఆ త్యాగాన్ని బీఆర్‌ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టె తెచ్చు కోని వాళ్లు త్యాగాలు చేసినట్లు చెప్పుకున్నారని, పెట్రోల్ పోసు కుని ప్రాణార్పణం చేసిన శ్రీకాంత్‌చారి త్యాగాన్ని ఏమనాలని, ఏ పదవులు ఆశించకుండా ప్రాణాలు అర్పించిన వారివి త్యాగాలు కావా అని ప్రశ్నించారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ కార్పొరేషన్‌లో తొలిదశ తాగునీటి ప్రాజెక్టు పనులకు, రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్ధికేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నాగార్జున డిగ్రీ కాలేజీలో ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీక్ష కూడా చేశారు : తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలిసిన అందరికీ నల్గొండ చరిత్ర తెలుసన్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన వారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రజలు గర్వంగా చెప్పుకునేలా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీక్ష కూడా చేశారని అన్నారు.మళ్లీ పదవులు ఇచ్చేందుకు సిద్ధంగా లేరు : కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని సీఎం అన్నారు. ఎంతోమంది త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని విమర్శించారు. పదేళ్లు పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్నందుకు ప్రజలు బహిష్కరించారని, కేసీఆర్ కుటుంబానికి మళ్లీ పదవులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.

## ఇతరులపై నిందలు వేయడానికి బదులుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి



**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్‌లోని కరాచీలో జరిగిన ఉగ్రదాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఇతర దేశాలపై వేలెత్తి చూపే బదులు, పాకిస్థాన్ తన భూభాగంలో పెరిగిపోతున్న ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మీడియా ప్రశ్నలకు స్పందించిన రణధీర్ జైస్వాల్, కరాచీ ఘటనకు సంబంధించి భారత్‌పై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. వాటిని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోందని స్పష్టం చేశారు. ఇతరులపై నిందలు వేయడం కంటే పాకిస్థాన్ తనలో తాను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచిం చారు. తమ భూభాగంలో ఉన్న ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించేందుకు విశ్వసనీయ చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంలో భాగంగా ఉపయోగించే ధోరణిని విడనాడాలని వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, శనివారం రాత్రి కరాచీలోని సింధ్ రేంజర్స్ భిట్టాయ్ వింగ్ ప్రధాన కార్యాలయంపై భారీ ఉగ్రదాడి జరిగింది. రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఆయుధాలతో వచ్చిన ఉగ్రవాదులు వాహనాన్ని ప్రధాన గేటుకు ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. అనంతరం గ్రెనేడ్లు విసురుతూ కాల్పులకు తెగబడ్డారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉగ్రవాదుల దాడికి సిబ్బంది వెంటనే ప్రతిదాడి ప్రారంభించారు.

## బెయిల్ రద్దవుతుందనే భయంతో రేవంత్ రెడ్డి 2,900 ఎకరాలు అప్పగించారు



**వికారాబాద్:** వికారాబాద్ అడవుల్లో 12 లక్షల చెట్లు నరికేసి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కడతామంటే నాడు కేసీఆర్ ఒప్పుకోలేదు. కానీ నేడు మోదీ ఒక్క మాట అడగగానే, బెయిల్ క్యాన్సిల్ అవుతుందనే భయంతో రేవంత్ రెడ్డి 2,900 ఎకరాలు అప్పగించారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మూసీ నది పుట్టిన జన్మస్థలంలోనే చెట్లను చంపేసి.. కిందికి వెళ్లి మూసీ సుందరీకరణ చేస్తామనడం కేవలం కమిషన్ల కోసమేనని కేటీఆర్ మండిపడ్డారు.కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ కలిసి వికారాబాద్ అడవులకు, భవిష్యత్ తరాలకు ఉరివేస్తున్నారు. 93 కోట్ల రూపాయలతో ఆనాడు 2023లో ఆనందన్న నన్నే పిలిచిండు.. నేను,సబితమ్మ వచ్చినం. ఆర్‌వోబీకి కూడా శంకుస్థాపన చేసినమన్నారు. వికారాబాద్ అభివృద్ధికి నాడు కేసీఆర్ కొత్త కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, ఆస్పత్రులు నిర్మించారన్నారు కేటీఆర్.వికారాబాద్, చేవెళ్ల, పరిగి, తాండూరు రైతాంగానికి సాగునీరు అందించేందుకు కోట్‌పల్లిలో దాదాపు 12వేల ఎకరాలకు, బంట్వారంలో 6 వేల ఎకరాలకు , ధరూర్‌లో 22 వేల ఎకరాలకు, మర్పల్లిలో 30 వేల ఎకరాలకు, మోమిన్ పేటలో 18 వేల ఎకరాలకు, వికారాబాద్ మండలంలో సుమారు 10 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అద్భుతమైన ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేట్టి, కాంగ్రెస్ ఎన్ని కేసులు వేసినా భయపడకుండా 90% పనులు పూర్తి చేశామని కేటీఆర్ స్పష్టం చేశారు. రిజర్వా యర్లన్నీ పూర్తయి కేవలం పంపులు నడపడమే మిగిలి ఉన్నా, ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేస్తే ప్రజలు కేసీఆర్ గుర్తుంచుకుంటారనే ఒకే ఒక్క ఈర్ష్యతో ఈ రేవంత్ ప్రభుత్వం ప్రాజెక్టును పక్కనబెట్టేసిందని కేటీఆర్ విమర్శించారు.

## నా పిలుపుతో బంగారం కొనుగోళ్లు తగ్గించారు



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. తన పిలుపులను కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్లు తగ్గించాలని, ఇంధన వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆదివారం ప్రసారమైన 135వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను ప్రస్తావించారు.' ప్రజలు తమ రోజువారీ జీవితంలో చేసిన చిన్న మార్పులే పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. బంగారం కొనుగోళ్లు తగ్గించాలన్న నా పిలుపును ప్రజలు అనుసరించారు. అనేక కుటుంబాలు ఈసారి పెళ్లిళ్ల కోసం కొత్త బంగారం కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకున్నాయి. అవసరం అయితే పాత బంగారాన్ని రీసైకిల్ చేసి కొత్త ఆభరణాలు తయారు చేసుకుంటున్నారు. ఇది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్ణయం.ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనం. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఎదుర్కొనగలదు' అని ప్రధాని మోదీ అన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి రక్షణ పోలియో చుక్కలు

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు.ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులు, నిర్మాణ ప్రదేశాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ ఎంలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' దేశ ప్రగతికి దిక్సూచి

**బీజేపీ జిల్లా ఇంఛార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్, విశాలజ్యోతి:** భారత గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని శివనగర్ 34వ డివిజన్,170వ బూత్‌లో అధ్యక్షరాలు మార్తా ఉషారాణి సమక్షంలో బీజేపీ శ్రేణులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రభారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రధాని మోడీ గారు 'మన్ కీ బాత్' ద్వారా రాజకీయేతర అంశాలను, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో సామాన్య ప్రజలు సాధిస్తున్న విజయాలను, వారి ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో సానుకూల మార్పు కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధాని ఇచ్చే పిలుపు స్ఫూర్తిదాయకమని




ఆయన పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు మాట్లాడుతూ, ప్రతి నెలా నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమం కేవలం రేడియో ప్రసంగం మాత్రమే కాదని, అది దేశ ప్రజల ఆలోచనల వేదిక అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, దేశాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బూత్ స్థాయి నుంచే పార్టీని పటిష్టం చేయాలని, ఈ దిశగా వరంగల్ జిల్లా కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం ఆదర్శనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, ఇనుముల అరుణ్ కుమార్ తాళ్ల పెల్లి శ్రీనివాస్, మండల నాయకులు కందుకూరి విజయ్ కుమార్, సందీప్ గార్లు పాల్గొన్నారు.

# పట్టణ పురోభివృద్ధికి అందరూభాగస్వామ్యులుకావాలి

**ఏ సమాజ విపత్తు వచ్చినా ముందుండేది వైశ్యులే**
**లి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు**

**మహబూబ్ నగర్, విశాలజ్యోతి :** పట్టణ అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన ప్రజలు భాగస్వామ్యులుగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. నగరంలోని వాసవి గార్డన్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ , పాలమూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. పట్టణ అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పెద్దలు తమ పాత పాఠశాలల అభివృద్ధికి ముందుకు వచ్చి, పాఠశాల విద్యా కమిటీలలో సభ్యులుగా సేవలు అందించాలని సూచించారు. సమాజానికి విపత్తులు వచ్చినప్పుడు వైద్యులు ముందుండి సేవలు అందిస్తారని, వైశ్యులు సంపద సృష్టించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. మహిళలు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని




అభినందించారు. ఉమ్మడి జిల్లా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గారిని ఒప్పించి మహబూబ్ నగర్ కు ఐఐఐటీ కళాశాలను తీసుకు వచ్చినట్లు చెప్పారు. పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.600 కోట్లు మంజూరు చేయించామని స్వయంగా ముఖ్యమంత్రి గారే ఇప్పటికే శంకుస్థాపన చేశారని త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. అలాగే రూ.220 కోట్ల రూపాయలతో నగరంలో శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం 14 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ తరాల కోసం ఆధునిక సదుపాయాలతో కూడిన నగరాన్ని నిర్మించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొంటూ, పట్టణ పురోభివృద్ధికి ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ, పట్టణ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు గుద్దేటి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కలకొండ రాఘవేందర్, కోశాధికారి వలకొండ చంద్రశేఖర్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జగం రాఘవేందర్ మరియు వాసవి కన్యకా పరమేశ్వరిదేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం

**వైద్యాధికారి డాక్టర్ కవిత**

**విశాలజ్యోతి (దంతాలపల్లి):** దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 0-5 సంవత్సరాల పిల్లలకి దంతాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పొన్నూటి బాలాజీ చేతుల మీదుగా పోలియో చుక్కలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండే చుక్కలు పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని సూచించరు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత



హెల్త్ సూపర్వైజర్ సుజాత కళావతి అంగన్వాడీ టీచర్స్ ఆశాలు పాల్గొన్నారు

# ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి



**మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజనీరాజశేఖర్**

**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూర్ పట్టణంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రజనీరాజశేఖర్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోలియో లేని సమాజమే ధ్యేయం

**బహుజన విద్యార్థి మోర్చా జిల్లా కార్యదర్శి పెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి.**

**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా పోలియో కేంద్రంలోని పాలయమైలిటీస్ అనేది ఒక వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి అనేది పిల్లలపై ప్రభావితం చూపుతుంది బహుజన విద్యార్థి మోర్చా జిల్లా కార్యదర్శి పెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి అన్నారు. అంతేకాకుండా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఎంతో డబ్బును ఖర్చుపెట్టి చేస్తున్నటువంటి మంచి కార్యక్రమం దీనిని చిన్నపిల్లలు తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్



డిపార్ట్మెంట్ వాళ్లు మరియు ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు తరతరులు పాల్గొన్నారు.

# ఒకే కేసులో సీఐ,ఎస్సైపై సస్పెన్షన్ వేటు

**జనగామ జిల్లా, విశాలజ్యోతి:** జనగామ జిల్లాలో ఒకే కేసుకు సంబంధించి ఇద్దరు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. నర్మెట సీఐ అబ్బయ్యతో పాటు ప్రస్తుతం ఏఆర్‌కు అటాచ్‌లో ఉన్న ఎస్సై షేక్ హమీద్‌ను సస్పెండ్ చేశారు. అధికారిక సమాచారం ప్రకారం, షేక్ హమీద్ బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో నమోదైన ఒక కేసు వ్యవహారంలో సీఐ, ఎస్సైలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శాఖాపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. పోచన్నపేట గ్రామానికి సంబంధించిన ఒక కేసు విషయంలోనే ఈ ఇద్దరు




అధికారులపై సస్పెన్షన్ వేటు పడినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకే కేసులో సీఐ, ఎస్సై ఇద్దరిపై ఒకేసారి సస్పెన్షన్ చర్యలు తీసు కోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# నల్లబెల్లం,గుడుంబా పటికను ధ్వంసం చేసిన పోలీసులు

**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ, తొర్రూర్ డీఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున మరిపెడ సర్కిల్ పోలీసులు, క్యూఆర్టీ బలగాలతో కలిసి చిన్నగూడూరు మండలం మంగోరిగూడెం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 250 ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, గుడుంబా, పటికతో పాటు గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం ఊట (వాష్)ను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. మైనర్లకు సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ఉన్న నిషేధం తదితర



అంశాలపై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు గ్రామస్తులకు తెలిపారు.

## పోలియో రహిత సమాజానికి నిర్మాణానికి సహకరించాల్న సర్పంచ్ కొండ ఊర్మిళ




**జనగామ జిల్లా, విశాలజ్యోతి:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ కొండ ఊర్మిళ, ఉపసర్పంచ్ జోగు అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు తమ చిన్నారులను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ సభ్యులు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** పోలియో రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూ పీ హెచ్ సి దేశాయిపేట పరిధిలో 0 -5 పిల్లలు 3,193 పిల్లలకు 13 బూతులు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయించనున్నట్లు పేర్కొన్నారు అదనంగా ఒక మొబైల్ బూతులు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ జ్యోత్స్న సూపర్వైజర్ జన్ను కోర్నెలు అనిల్ కుమార్, అమృత , కుమార్, ఇస్రారాత్ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల్లోనూ అగ్రకులాల ఆధిపత్యం



**ఫీజు రీయంబర్స్మెంట్ రద్దుకు కుట్ర చేస్తున్నారు**
**లి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:** రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అగ్రకులాల ఆధిపత్యమే కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే బీసీలకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినప్పటికీ, వచ్చిన తెలంగాణలో పిడికెడు శాతం లేని అగ్రకులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య 24 మంది ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చాక 19 మంది అయ్యారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐదుగురు బీసీ మంత్రులు ఉంటే..ప్రస్తుతం ముగ్గురే ఉన్నారని తెలిపారు. 2008లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా అమలు చేశారని, తెలంగాణ వచ్చాక పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై బీసీ సంక్షేమ సంఘం తిరుగులేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ప్రతి తల్లితండ్రి పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలి

**పోలియో రహిత తెలంగాణే లక్ష్యం.**

**చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత.**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**



**పెద్దపల్లి జిల్లా, విశాలజ్యోతి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం రోజున నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యాధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, డాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక

## ఏడు పదుల వయస్సులోనూ చెక్కుచెదరని స్నేహం



**బూర్గంపహాడ్ :** స్నేహాన్ని కన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడలాగా నిన్నువీడి పోదురా.. అన్న అర్థానికి కొత్త నిర్వచనం చెప్పారు ఏడు పదుల వయస్సున్న పూర్వ విద్యార్థులు . బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక ఆద్యంతం అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది.ఆదివారం జక్కం పెద్ద బుచ్చయ్య మెమోరియల్ కళాశాలలో 1967–68 సంవత్సరంలో హైస్కూల్ బ్యాచ్ స్వర్ణోత్సవ కలయిక కన్నులపండువగా సాగింది. ప్రముఖ వైద్యులు చెన్నం సత్యనా రాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో 70 ఏళ్లకు పైబడిన రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖ న్యాయవాదులు, వైద్యులు, రాజకీయ నాయకులు, రైతులు, వ్యాపారులతో పాటు జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ నక్సల్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్థిరపడిన వీరంతా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొని చిన్ననాటి స్నేహితులతో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపి ప్రస్తుత జీవనశైలిని పంచుకున్నారు. అనంతరం అందరూ ఒకచోట చేరి సహపంక్తి భోజనాలు చేశారు.జూనియర్ కళాశాల డోనర్ జక్కం గోపయ్యతో పాటు మృతిచెందిన తమ మిత్రులకు సంతాపం తెలిపి రెండు నిముషాలు మౌనం పాటించారు. నిర్వాహకులు డాక్టర్ చెన్నం సత్యనారాయణను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చందా లింగయ్యదొర, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

### శ్రీలంక మాజీ ఆల్‌రౌండర్ తిలకరత్నే దిల్షాన్



**'ఖమ్మం:** శ్రీలంక క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, దిగ్గజ ఆల్‌రౌండర్ తిలకరత్నే దిల్షాన్ కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న లీగ్‌లో 'ఖమ్మం ఏసెస్' జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న ఆయన, హైదరాబాద్ షెడ్యూల్ మధ్యలో లభించిన విరామ సమయంలో తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.దిల్షాన్ ఆదివారం ఉదయం విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ ఆయన ధోతి ధరించి స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలకగా, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపలికి వచ్చిన తిలకరత్నే దిల్షాన్‌ను చూసేందుకు భక్తులు, క్రికెట్ అభిమానులు ఎగబడ్డారు. ఆయనతో సెల్ఫీల కోసం పోటీ పడగా, దిల్షాన్ కూడా ఎంతో ఓపికగా నవ్వుతూ అభిమానులకు అభివాదం చేస్తూ సెల్ఫీలు ఇచ్చారు

# గ్రామ గ్రామాన పల్స్ పోలియో కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రం తో పాటు భూంపల్లి జనగాం లింగంపల్లి తుక్కుజివాడి తిమ్మాజివాడి ఉత్తనూర్ వజ్జపల్లి. వజ్జపల్లి తండా, యాచారం తండా సజ్జనాయక్ తాండ, పూర్వ నాయక్ తాండ, తగ్గి కల్వరాల్, పద్మా జీవడి మొడేగం, అడ్లూరు ఎల్లారెడ్డి మర్కల్ తిరుమన పల్లి కుప్రియాల్ ధర్మరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈరోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మొత్తం 3,044 మంది 5 సంవత్సరాల లోపు చిన్నారులు లక్ష్యంగా ఉండగా, 96.4% కవరేజ్ సాధించి 2,934 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయబడినాయి.ఈ కార్యక్రమంలో 80 మంది సిబ్బంది ( ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు), 2 సూపర్వైజర్ బృందాలు, 1 మొబైల్ టీమ్, 1 ట్రాన్సిట్ టీమ్ పాల్గొని 19 పోలియో బూత్‌ల ద్వారా సేవలు అందించారు.బూత్‌లో పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, రాబోయే 2 రోజుల పాటు ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. ఐదు సంవత్సరాల లోపు ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అస్మా అఫ్షీన్ కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నాగరాజు మరియు ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో పురుగుల ఉప్మా

## ఆందోళనలో విద్యార్థులు



**హనుమకొండ చౌరస్తా, జూన్ 28:** కాకతీయ యూనివర్సిటీ (కేయూ) హాస్టల్ మెస్‌లో ఆదివారం ఉదయం విద్యార్థులకు అందించిన ఉప్మాలో పురుగులు కనిపించడం కలకలం రేపింది. టిఫిన్‌లో పురుగులు గుర్తించిన విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు.హాస్టల్ మెస్‌లో నాణ్యమైన ఆహారం అందించడం లేదని కేయూ విద్యార్థులు ఆరోపించారు. గతంలోనూ భోజనంలో పురుగులు, ఇనుప మేకులు కనిపించిన విషయాన్ని గుర్తుచేశారు. మెస్‌లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, ఉడికీఉడకని అన్నం, నీళ్లచారు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. హాస్టల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మెస్ నిర్వహణలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ మెస్‌లో నాన్ బార్డర్స్‌కు కూడా భోజనం అందిస్తున్నారని.. దీనివల్ల హాస్టల్ విద్యార్థులకు సరిపడా ఆహారం అందించడం లేదని అన్నారు. వెంటనే మెస్ నిర్వహణలో మార్పులు చేసి, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమించాలి సీపీఐ

### జాతీయ నేత చాడ వెంకటరెడ్డి



**చిగురుమామిడి, జూన్ 28 :** భారత కమ్యూనిస్టు పార్టీ కోసం విశేషంగా కృషిచేసి అసువులు బాసి, ఆశయాల సాధన కోసం కృషిచేసి అమరులైన వారు త్యాగాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో స్వర్గీయ మాజీ ఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి సతీమణి మాజీ ఎంపీటీసీ చాడ శోభ ప్రథమ సంవత్సరం వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటం వద్ద నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం బొమ్మనపల్లిలోని కుందేళ్ల వెంకటి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ కోసం అంకితభావంతో అనేక ఉద్యమాలు పోరాటాలు చేశాం న్నారు.పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, చాడ మురళీధర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, అంది చిన్నస్వామి, బూడిద సదాశివ, గ్రామ శాఖ కార్యదర్శి అందె సంపత్, మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి, నాయకులు మొగిలి ఓదెలు, తాళ్లపల్లి చంద్రయ్య, తిరుపతి, రాజు, కొమురయ్య, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు రేకొండలో సామాజికవేత్తలు కొమురవెల్లి రమేష్ గొడిశాల శ్రీనివాస్, జీవన్, నాగిళ్ల సదానందం, బండోజు రమేష్, దుబ్బాక వెంకటేష్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

# సీతక్క, పొంగులేటి ఇసుక దందాకు

## వ్యతిరేకంగా 'ఛలో గోదావరి' వై.సతీష్ రెడ్డి




**ములుగు :** జిల్లాలోని గోదావరి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతోందని బీఆర్ఎస్ నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి తెలిపారు. ఇసుక అక్రమాలపై ఆధారాలతో సహా కలెక్టర్‌కు, ఆర్డీవోకు ఫిర్యాదు చేసి వారం రోజులు అవుతున్నా, కనీసం ఉలుకు పలుకూ లేదని పేర్కొన్నారు. సీతమ్మ సాగర్ డీ సిల్టింగ్ పేరుతో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై ఆధారాలన్నీ అందజేయగా అధికారులు చర్యలు తీసుకుంటారని భావించాం. ఇప్పటికే తవ్వి తీసిన ఇసుకను సీజ్ చేసి పనులు నిలివేస్తారని అనుకున్నాం. కానీ వారం రోజులు గడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో మంత్రులు సీతక్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలకంగా ఉన్నారు కాబట్టే అధికారులు చర్యలు తీసుకోవడం లేదేనేది స్పష్టమవుతోందని వెల్లడించారు.తవ్వకాలు జరుగుతున్న చోటికి వెళితే మంత్రులు సీతక్క, పొంగులేటి ఇసుక అక్రమాల గుట్టు రట్టవుతుందనే అధికారులు అటువైపు వెళ్లడం లేదని విమర్శించారు. అక్రమంగా అనుమతులు ఇవ్వడమే కాకుండా, ఇప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నందున ఖచ్చితంగా పెద్దల అక్రమార్జన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగుంటుతాయని రైతులు నెత్తి నోరు మొత్తుకుంటున్నా అధికారులు చర్యలకు కదలడం లేదని ఆరోపించారు.కాసుల కక్కుర్తితోనే ఇదంతా చేస్తున్నారు. మంత్రులకు అధికారులు సహకరిస్తున్నారో.. లేదా భయపడుతున్నారో తెలియదు కానీ.. ఆ పాపంలో వీళ్లు కూడా పాలు పంచుకుంటున్నారని దుయ్యబట్టారు. వెంటనే గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు ఆపకపోతే,మేం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఛలో గోదావరి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రహదారులను దిగ్బంధించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటాం. ఇప్పటికే తవ్వి గుట్టలుగా పోసిన ఇసుకను సీజ్ చేస్తాం. మంత్రుల అక్రమార్జనను, వారికి సహకరిస్తున్న ముందు పెడతామని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**1977 - 78 సంవత్సర పూర్వ విద్యార్థులు**



**విశాలజ్యోతి (దంతాలపల్లి):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 1977 –78 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న వేణుమాధవ్ రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించారు. పూర్వ విద్యా ర్థులు ఒకే చోట చేరి చిన్ననాటి స్నేహితులను కలుసుకునేటందుకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరవె సుకోవడంతోపాటు తమకు విద్య నేర్పిన గురువులును సన్మానించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల మధ్య పరిచయాలు పెంచుకొనుటకు చాలా ఉప యోగపడుతుందని పూర్వ విద్యార్థులు అన్నారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవ డంతో ఒకరినొకరు ఆప్యాయతగా పలకరి ంచుకున్నారు. వారికి విద్యలు నేర్పిన గురువు లను వేదికపై ఆహ్వానించి శాలువలు కప్పి జ్ఞాపకాలతో సత్కరించారు. ఇప్పుడు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో 25 మంది పూర్వ విద్యార్థులు వారి వారి కుటుంబాలతో పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. అప్పటి గురువులు లక్ష్మీనారాయణ సత్తయ్య ప్రసాదరావు గురువులను ఆహ్వానించారు.

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివాజీ రెడ్డి వెంకటేశ్వర్లు రామ చంద్రయ్య ఉపేంద్ర చారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి ఆస్పత్రిలో మహిళ హల్ చల్



ఎల్బీ నగర్‌లోని హాస్పిటల్‌లో అర్ధరాత్రి ఓ మహిళ హల్ చల్ చేసింది. లలిత కరీర అనే మహిళ కడుపునొప్పి ఉందంటూ ఎల్బీ నగర్ శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్‌లోని అత్యవసర విభాగంలో చేరింది. ప్రాథమిక చికిత్సనందించిన డాక్టర్లు ఆమెకు పరీక్షలు నిర్వహించి ఎలాంటి అనారోగ్య సమస్య లేదని తెలియజేశారు. దీంతో లలిత కరీర డాక్టర్లపై ఆగ్రహంతో ఊగిపోతూ దూషిస్తూ వారిపై దాడికి పాల్పడింది.దాడి అనంతరం లలిత కరీర యూ 08 9824 నంబర్ కారును స్వయంగా నడుపుకుంటూ వనస్థలిపురంలోని సహారా హాస్పిటల్‌కు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎల్బీ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంతకీ ఆ మహిళ డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది పట్ల అలా ఎందుకు ప్రవర్తించిందనేది తెలియాల్సి ఉంది.

# మల్లాపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మల్లాపూర్, జూన్ 28 :** మల్లాపూర్ మండల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లయన్స్ క్లబ్ ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రేవెల్లి తిరుపతి (ముత్యంపేట), కార్యదర్శిగా మండ స్వామి (మల్లాపూర్), కోశాధికారిగా కల్లెం నాగిరెడ్డి (సిరిపూర్) లను నియమించినట్లు ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సభ్యుల సమిష్టి సహకారంతో మండలంలో క్లబ్ సేవలను విస్తృతంగా అందిస్తామాని, తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. అనంతరం సీనియర్ నేతలు జువ్వాడి కృష్ణారావు, ఎలాల జలపతిరెడ్డి, వెల్మల శ్రీనివాసరావులు కలిసి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఇక్కడ లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# టీడీపీ దాడులకు బయపడే ప్రసక్తే లేదు అంబటి రాంబాబు



**అమరావతి :** ఏపీలో టీడీపీ ప్రభుత్వ అరాచక పాలనకు, దాడులకు బయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి , వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం ఉండవల్లిలో వైసీపీ నాయకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. దాడులకు పాల్పడమే కాకుండా ఉల్టా తమపైనే కేసులు బనాయించడం ధర్మామమా అంటూ ప్రశ్నించారు. దాడులకు పాల్పడింది స్పష్టంగా వీడియో రికార్డులో ఉందని పేర్కొన్నారు. అనైతీకంగా, అరాచకాలకు పాల్పడుతున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీ దాడులకు బయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమరావతిపై చంద్రబాబు రూ. 47 వేల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు . అమరావతిని అడ్డుపెట్టుకుని చంద్రబాబు దోపిడీకి పాల్ప డుతున్నారని భూములు ఇవ్వడానికి ఇష్టపడని రైతులను వేదిస్తున్నారని, రైతుల పొలాల్లోకి కొండవీటి వాగు నీళ్లను మళ్లిస్తూ పంటను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. అమరావతి రైతుల వద్దకు వెళ్లడానికి పర్మిషన్ కావాలా అదేమైనా పాకిస్తానా అంటూ నిలదీశారు. టీడీపీ గూండాల చేతిలోనే కానిస్టేబుల్ గాయపడ్డారని అంబటి స్పష్టం చేశారు. సాయికృష్ణ కేసును సీబీఐతో విచారించాలని తల్లి విజయలక్ష్మి పిటిషన్ వేసింది. డెడ్‌బాడీ విలువ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు తెలుసా.. డెడ్‌బాడీ, బూడిద కూడా ఇవ్వకుండా క్రిమినల్ అంటూ మాట్లాడడం సమంజసమా అంటూ ప్రశ్నించారు.

# ఏపీలో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై
# బొత్స కీలక వ్యాఖ్యలు



**అమరావతి :** ఏపీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఏర్పాట్లపై వైసీపీ ఎమ్మెల్సీ, మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ కూటమి సర్కార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. జూలై ఒకటిన రాష్ట్రపతి రాష్ట్రంలో పర్యటన సందర్భంగా ఆమెకు ప్రైవేట్ హోటల్‌లో బస ఏర్పాటుపై మండిపడ్డారు. వాస్తవానికి ఆమెకు ప్రభుత్వ అతిథి గృహంలో బస ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రైవేట్ సంస్థకు సంపదను దోచుపెట్టేందుకు రాష్ట్రపతిని ప్రైవేట్ హోటల్‌లో బస ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రం పరువు పోతుందని పేర్కొన్నారు. అవసరం అనుకుంటే ప్రభుత్వ గెస్ట్‌హౌజ్‌లను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తుందని, వైసీపీ నాయకులు అమరావతి లో రైతులతో మాట్లడేందుకు వెళ్తే టీడీప గూండాలు దాడులకు పాల్పడి తమపైనే ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి తీరని మచ్చను తీసుకువస్తున్నారని వెల్లడించారు. అమరావతిలో అక్రమాలు బయట పడతాయనే భయంతో ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. దేశ సంస్కృతికి విరుద్ధంగా బీచ్‌లు, ఎయిర్ పోర్టులలో బార్లు పెట్టే ఆలోచనను వ్యతిరేకించారు. ఏపీలో రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నన్ని రోజులు మొదట నష్టపోయేది రైతులేనని పేర్కొన్నారు.

## ట్రాలీ ఆటోను ఢీకొట్టిన లారీ
# ముగ్గురు దుర్మరణం




**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం జమేదారిపుట్టుగ వద్ద ట్రాలీ ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు.

గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు పంపింది. మృతదేహాలను పోస్టుమారాటానికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

# వంతారా తరహాలో తిరుమలలోని టీటీడీ గోశాల
# జంతు సంరక్షణ కేంద్రం అనంత్ అంబానీ



**తిరుమల :** ప్రముఖ రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ ఆదివారం తెల్లవారుజామున తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అనంత్ అంబానీకి ఆలయ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానికి ముందు అనంత్ అంబానీ స్వామివారికి తలనీలాలు సమర్పించి, స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను సందర్శించారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రిలయన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంతారా జంతు సంరక్షణ కేంద్రం తరహాలోనే తిరుమలలోని టీటీడీ గోశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనంత్ అంబానీ అంగీకారం తెలిపారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణ, భక్తుల రవాణా సౌకర్యాలలో భాగంగా సుమారు రూ. 27.5 కోట్ల విలువ చేసే 25 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులను అందించాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కోరిన మేరకు టీటీడీకి 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. వాటి నిర్వహణకు అవసరమైన 50 మంది డ్రైవర్లను వారికి అయ్యే జీతభత్యాలను సైతం రిలయన్స్ సంస్థ భరిస్తుందని తెలిపారు.


వీటితో పాటు తిరు మల కొండపై ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రత్యేకంగా ఛార్జింగ్ స్టేషన్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# ఉండవల్లి ఘటనలో వైసీపీ ముఖ్య
# నాయకులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**అమరావతి :** రైతాంగ సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన సందర్భంగా తాడేపల్లిలో తలెత్తిన ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా వైసీపీ ముఖ్య నాయకుల తాడేపల్లి పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు నమోదు చేశారు. శనివారం వైసీపీ నాయకులు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్‌తో పాటు మరికొందరు అమరావతికి బయలుదేరారు. వారి రాకను గమనించిన రైతులు, టీడీపీ నాయకులు తాడేపల్లి మండలం ఉండవల్లిలో అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకున్న గాని పరస్పరం రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. ఘటనలో కానిస్టేబుల్‌కు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. కాగా ఘటనపై పెనుమాకకు చెందిన తెనాలి మాణిక్యం ఫిర్యాదు మేరకు వైసీపీ నాయకులు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్‌తోపాటు పానుగంటి చైతన్య, డైమండ్ బాబు,మేక శివారెడ్డి, నూనె ఉమామహేశ్వర్‌రెడ్డి, దొంతిరెడ్డి వేమారెడ్డి, నారాయణమూర్తి లపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అదేవిధంగా పోలీస్ విధులకు ఆటంకం కలిగించినందుకు తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు ఫిర్యాదు మేరకు అంబటి రాంబాబు, పేర్ని నాని, దేవినేని అవినాష్,చైతన్యపైపోలీస్‌యాక్ట్ 30 ప్రకారం కేసు నమోదు చేశారు.

# తిరుమలలో అనూహ్య రద్దీ కారణంగా
# సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల :** వేసవి సెలవులు ముగిసిపోవడంతో పాటు వారాంతం రావడంతో తిరుమల లో అనూహ్య రద్దీ నెలకొంది. దీంతో అధిక మంది భక్తులకు దర్శనాలు కల్పించేందుకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిఫార్సు లేఖలు స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఆన్ లైన్ కరెంట్ బుకింగ్ లో ఏరోజుకారోజు జారీ చేసే 800 శ్రీవాణి దర్శన టికెట్ల జారీని కూడా సోమవారం రద్దు చేశామన్నారు. ఈ విషయాన్ని గమనించి భక్తులు తమ తిరుమల యాత్రకు ప్రణాళిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ సీనియర్ అధికారులందరూ భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. 85,582 మంది దర్శనంఇటీవల కాలంలో శనివారం అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. 85,582 మంది శ్రీవారిని దర్శించుకోగా 44,155 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 30 గంటల్లో సర్వదర్శనం అవుతుం దని టీటీడీ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.76 ఆదాయం వచ్చిందన్నారు. 4.66 లక్షల లడ్డూలను విక్రయించగా 3.43 లక్షల మంది అన్నదానం స్వీకరించారని వివరించారు.

# హైదరాబాద్‌లో వేల కోట్ల విలువైన
# భూకబ్జాకు టీడీపీ ఎంపీ భారీ స్కెచ్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ధకాలం దాటిన తర్వాత కూడా రాష్ట్రంలో ఆంధ్రా నేతల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ఏపీ నేతలు హైదరాబాద్‌లో భూకబ్జాకు తెరలేపుతున్న ఘటనలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తాజాగా ఏపీ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని హైదరాబాద్‌లో భారీ విలువైన భూ కబ్జాకు ప్లాన్ చేశాడన్న వార్త చర్చనీయాంశంగా మారింది. టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని వేల కోట్ల విలువైన 112 ఎకరాల పార్క్ స్థలం కబ్జాకు యత్నం చేసినట్టు కేశినేని నాని సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రగతి నగర్ -- శాంషీగూడలో ఐటీ కారిడార్ విస్తరణ కోసం కేటాయించిన అత్యంత విలువైన 112.72 ఎకరాల భూమిని కేశినేని చిన్ని కుటుంబ సభ్యుల బినామీ నెట్‌వర్క్ వీ/o ఎక్సెల్లా ప్రాపర్టీస్ ద్వారా ఆక్రమించేందుకు యత్నిస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 57 లోని భూమి పూర్తిగా పోరంబోకు సర్కారీ (ప్రభుత్వ భూమి) అని కలెక్టర్ తేల్చినా ల్యాండ్ గ్రాబింగ్ ఆగకపో గురిచేస్తోంది.

# లడ్డూపై లేచిన నోరు, అయోధ్య చోరీపై ఎందుకు లేవట్లేదు
# బాబు, పవన్‌లపై సీపీఐ నేత రామకృష్ణ తీవ్ర ఆగ్రహం



**ఏపీ:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుమల టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంపై గతంలో పదేపదే ప్రచారం చేసిన ఈ ఇద్దరు నేతలు, ఇప్పుడు అయోధ్య రాముని విరాళాల చోరీ ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు. తిరుమల లడ్డూ విషయంలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఎక్కడపడితే అక్కడ విమర్శలు చేసి, ఏకంగా తిరుమలకు పాదయాత్రలు చేసిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు అయోధ్య రామభక్తుల మనోభావాలు దెబ్బతింటే ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ఎన్డీయే కూటమిలో భాగస్వాములుగా ఉన్న వీరు ఈ నిధుల దుర్వినియోగంపై సమాధానం చెప్పాలన్నారు. సనాతన ధర్మ ప్రచారకర్తగా చెప్పుకునే పవన్ కళ్యాణ్, భక్తుల మనోభావాలను కాపాడటా నికి ఇప్పుడు అమరావతి నుంచి అయోధ్య వరకు పాదయాత్ర చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

# అమ్మవారి దర్శనం కోసం
# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు




**విజయవాడ, జూన్ 28:** ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గమల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువుదీరిన దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పొటెత్తారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతోపాటు ఈ రోజు ఆదివారం కూడా కావడంతో.. భారీగా భక్తులు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చారు. ఉదయం 7.00 గంటల నుంచి భక్తుల రద్దీ బాగా పెరిగింది. క్యూ లైన్లు అన్ని భక్తులతో కిక్కిరిసి పోయాయి.

దాంతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఉదయం 10.30 గంటల నుంచి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అన్ని రకాల వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఆలయ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఆలయానికి వెళ్లే ప్రసాదం విక్రయించే ప్రదేశం, అన్నప్రసాద కేంద్రాలన్నీభక్తులతో నిండి పోయాయి.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# ఎక్స్‌ప్రెస్ వేపై ఎగ్జిట్ మిస్సైన

## కారు తర్వాత ఏం జరిగిందంటే



**లక్నో:** ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణించిన కారు ఎగ్జిట్ వే మిస్సయ్యింది. దీంతో డ్రైవర్ ఆ కారును రివర్స్‌లో నడిపాడు. ఇంతలో వేగంగా దూసుకొచ్చిన స్కార్పియో ఎస్‌యూవీ దానిని ఢీకొట్టింది. సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని బహదూర్‌గఢ్‌కు చెందిన ఒక కుటుంబం హరిద్వార్‌లోని గంగానదిలో పుణ్యస్నానం, ఆలయ దర్శనం కోసం కారులో బయలుదేరారు. ఢిల్లీ–డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేపై అది ప్రయాణించింది.
కాగా, ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లాలో 'హల్గోయా కట్' సమీపంలో ఎగ్జిట్ వేను కారు డ్రైవర్ మిస్ అయ్యాడు. దీంతో ఆ కారును రివర్స్ చేస్తుండగా అతివేగంగా వచ్చిన స్కార్పియో ఎస్‌యూవీ బలంగా ఢీకొట్టింది. ఆ కారును కొంతదూరం ఈడ్చుకెళ్లిన స్కార్పియో అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. మరోవైపు ఈ ప్రమాదంలో ఆ కారు నుజ్జునుజ్జు అయ్యింది. అందులో ప్రయాణించిన వారిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మృతులను ప్రవీణ్ (40), అతడి భార్య ప్రీతి (37), వృద్ధురాలైన తల్లి సుదేశ్, తొమ్మిదేళ్ల శివాన్ష్‌గా పోలీసులు గుర్తించారు. ఆ కుటుంబానికి చెందిన మరో ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ వేపై ఉన్న సీసీటీవీలో రికార్డైన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# 'రాహుల్‌గాంధీ కనబడుటలేదు'

## ఢిల్లీ అంతటా వెలసిన పోస్టర్‌లు




**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో రాజకీయ కలకలం రేగింది. కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'కనిపించడం లేదు' (మిస్సింగ్) అంటూ ఆదివారం ఢిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో వెలిసిన పోస్టర్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాహుల్‌గాంధీ తాజా విదేశీ పర్యటనను లక్ష్యంగా చేసుకుని అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య సాగుతున్న పొలిటికల్ వార్‌లో ఈ పరిణామం సరికొత్త మలుపు తిప్పింది. ఢిల్లీలోని ఫిరోజ్‌షా రోడ్డుతో పాటు పలు ప్రధాన కూడళ్లలో రాహుల్‌గాంధీ ఫొటోతో కూడిన 'మిస్సింగ్' పోస్టర్లు ప్రత్యక్షమయ్యాయి. అయితే ఈ పోస్టర్లను ఎవరు అంటించారనేది ప్రస్తుతానికి స్పష్టంగా తెలియరాలేదు. పార్లమెంట్ సమావేశాలు, కీలక ఎన్నికలు, లేదా పార్టీ అంతర్గత ప్రాముఖ్యత కలిగిన సమయాల్లో రాహుల్‌గాంధీ దేశంలో ఉండరంటూ శనివారం నుంచే బీజేపీ తన విమర్శల పదును పెంచిన మరుసటి రోజే ఈ పోస్టర్లు కలకలం రేపడం గమనార్హం. ఈ అంశంపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ ఎంపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత పదవిని 'లీడర్ ఆఫ్ పర్యటన్ అండ్ పార్టీయింగ్' గా మార్చేశారని ఎద్దేవాచేశారు. పార్లమెంట్ నడుస్తున్నప్పుడు లేదా దేశానికి, సొంత పార్టీకి ఆయన అవసరం ఉన్నప్పుడల్లా విదేశాలకు వెళ్లడం రాహుల్‌కు అలవాటుగా మారిందని, ప్రజల కంటే ఆయన టూరిజానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

# భార్యపై అనుమానం ఇంట్లో

## నిద్రిస్తుండగా నరికి చంపిన భర్త





**బెంగళూరు:** తన భార్యకు మరో వ్యక్తితో సంబంధం ఉన్నదని ఆమె భర్త అనుమానించాడు. మద్యానికి బానిసైన అతడు ఇంట్లో నిద్రిస్తున్న భార్యను నరికి చంపాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల శోభ, పర్శుండ సరవాద్‌కు 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు.
కాగా, కటగేరిలోని ఓజికర్ మఠం పాంశాలలో వంట మనిషిగా శోభ పనిచేస్తున్నది. అయితే తన భార్యకు మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు భర్త అనుమానించాడు. ఈ నేపథ్యంలో మద్యం సేవించిన అతడు రాత్రి వేళ ఇంట్లో నిద్రిస్తున్న భార్యపై పదునైన ఆయుధంతో నరికి చంపాడు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. శోభ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఆమె హత్యపై కేసు నమోదు చేశారు. నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే భార్య ప్రవర్తనపై భర్తకు ఉన్న అనుమానం, అతడి మద్యపాన వ్యసనం ఈ హత్యకు కారణంగా ప్రాథమిక విచారణలో తెలిసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# హోటల్ యజమానికి బాలిక విక్రయం

## 5 రోజుల పాటు 30 మందికిపైగా అత్యాచారం



**జైపూర్:** ఇంటి నుంచి అదృశ్యమైన బాలికను ఒక వ్యక్తి హోటల్ యజమానికి అమ్మేశాడు. ఈ నేపథ్యంలో ఐదు రోజుల పాటు 30 మందికిపైగా వ్యక్తులు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత బాలిక ఫిర్యాదుతో పలువురు హోటల్ యజమానులు, నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ జిల్లాలో ఈ దారుణం జరిగింది. 13 ఏళ్ల బాలిక తన ఇంటి నుంచి అదృశ్యమైంది. రిక్షా లాగే వ్యక్తి ఆమెను ఒక హోటల్ యజమానికి విక్రయించాడు. ఈ నేపథ్యంలో ఐదు రోజుల పాటు పలు హోటల్స్‌లో ఆ బాలికపై లైంగిక దాడి జరిగింది. సుమారు 30 మందికిపైగా వ్యక్తులు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. కాగా, బాధిత బాలిక ఈ దారుణం గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పదేపదే జరిగిన అత్యాచారాల వల్ల కలిగే బాధను భరించలేనప్పుడు తనతో బలవంతంగా మద్యం తాగించారని ఆమె ఆరోపించింది. దీంతో పోస్కో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పలువురు హోటల్ యజమానులు, నిర్వాహకులను అరెస్టు చేశారు. మరోవైపు ఈ నేర సంఘటన బయటకు రాకుండా అణచివేసే ప్రయత్నం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. శ్రీ గంగానగర్ ప్రముఖ పర్యాటక ప్రాంతం కానప్పటికీ 150కు పైగా అక్రమ హోటళ్లు ఉన్నాయని స్థానికులు ఆరోపించారు. వాటిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా నిరసనలో పాల్గొన్నది. రిక్షా లాగే వ్యక్తితో పాటు హోటల్ నిర్వాహకులందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులను సస్పెండ్ చేయాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు.


# ఫ్రాన్స్‌లో కూలిన విమానం 11 మంది మృతి



**పారిస్:** స్కైడైవర్ల బృందంతో వెళ్తున్న చిన్న విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మృతుల్లో ఐదుగురు శిక్షకులు, ఐదుగురు విద్యార్థులు, పైలట్ ఉన్నారు. ఫ్రాన్స్‌లోని నాన్సీ సమీపంలోని టోమ్‌బ్లైన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో స్కైడైవర్ల బృందాన్ని తీసుకెళ్తున్న చిన్న ప్రైవేట్ విమానం రహదారి పక్కన ఉన్న ప్రాంతంలో కూలిపోయింది. విమాన ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, అత్యవసర వైద్య సేవల బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాగా, ఈ ప్రమాదంలో 11 మంది మరణించినట్లు అధికారులు గుర్తించారు. మృతుల్లో ఐదుగురు స్కైడైవింగ్ శిక్షకులు, ఐదుగురు విద్యార్థులు, పైలట్ ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా ఉండేందుకు ప్రమాద స్థలానికి దూరంగా ఉండాలని ప్రజలు, వాహనదారులకు పోలీసులు సూచించారు.

# కరాచీ పేలుళ్లకు భారత్ కారణమన్న పాక్

## తీవ్రంగా ఖండించిన ఇండియా




**కరాచీ:** తీవ్రవాదులకు స్వర్గధామంగా ఉన్న పాకిస్తాన్.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది. తాజాగా పాకిస్తాన్‌లోని కరాచీలో జరిగిన పేలుళ్లకు, ఇండియాకు సంబంధం ఉందని పాకిస్తాన్ ఆరోపించింది. ఈ ప్రచారాన్ని భారత్ ఖండించింది. పాకిస్తాన్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసింది. కరాచీలోని సింధ్ రేంజర్ల కాంపౌండ్ లక్ష్యంగా శనివారం రాత్రి దాడి జరిగింది. ఈ ఘటనలో నలుగురు పాక్ సైనికులు మరణించారు. పాక్ సైన్యం జరిపిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు మరణించారు. అయితే, ఈ ఘటనకు భారత్‌కు సంబంధం ఉందని పాకిస్తాన్ ఆరోపించింది. ఈ ఆరోపణలపై భారత విదేశీ వ్యవహారాల శాఖ ఘాటుగా స్పందించింది. ఈ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై ఒక ప్రకటన విడుదల చేశారు. "కరాచీ దాడులకు సంబంధించి భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి. ఈ ఆరోపణల్ని భారత్ ఖండిస్తోంది. ఇతరుల్ని వేలెత్తి చూపే ముందు పాకిస్తాన్ తన దేశంలోని ఉగ్రవాదులపై దృష్టి సారించాలి. స్వదేశంలో ఉన్న ఉగ్రస్థావరాలపై పాక్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదంపై ఆధారపడే విధానాన్ని పాక్ విడిచిపెట్టాలి" అంటూ ప్రకటన విడుదల చేసింది. తమ దేశంలోని భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే పాక్ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. దీని ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు నిలయంగా మారిందని, అక్కడే ఉగ్ర స్థావరాలున్నాయని భారత్ పరోక్షంగా స్పష్టం చేసింది. కరాచీ పేలుళ్ల అంశంలో ఇండియాపై పాక్ ఆరోపణలు చేస్తే.. ఈ దాడికి తామే బాధ్యులమని జమాత్–ఉల్–అహ్రార్ సంస్థ ప్రకటించుకుంది. ఇది నిషేధిత తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) అనే పాక్ ఉగ్రసంస్థ నుంచి విడిపోయిన సంస్థ. గతంలో కూడా ఈ సంస్థ పాక్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు, సైనికులు లక్ష్యంగా దాడి చేసింది. 202౦4 తొలిసారిగా కరాచీలో చైనా ఇంజినీర్లపై ఈ సంస్థ ఉగ్రదాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరు చైనీయులు మరణించారు.

# వెయ్యికి చేరువైన వెనెజువెలా భూకంప మృతుల సంఖ్య

## 50 వేల మందికిపైగా గల్లంతు



**వెనెజువెలా:** ను కుదిపేసిన రెండు వరుస భూకంపాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. జూన్ 24న సెకన్ల వ్యవధిలో 7.2, 7.5 తీవ్రతగల రెండు శక్తిమంతమైన భూకంపాలు వెనెజువెలాను కుదిపేశాయి. ఈ జంట భూకంపాల కారణంగా సంభవించిన మరణాల సంఖ్య దాదాపు వెయ్యికి చేరువైనట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. అదేవిధంగా మూడు వేల మందికిపైగా గాయపడ్డారని, మరో 50 వేల మందికిపైగా ఆచూకీ తెలియకుండా పోయారని అధికారులు తెలిపారు. శిథిలాల కింద ఇంకా వందలాది మంది చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. రాజధాని కారకస్, లా గువేరా, యరాకుయ్, కారబోబో ప్రాంతాల్లో భారీ స్థాయిలో నష్టం జరిగింది. వందలాది భవనాలు కూలిపోగా, రహదారులు, వంతెనలు, ఆసుపత్రులు, విమానాశ్రయాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. విద్యుత్, సమాచార వ్యవస్థలు కూడా పలు ప్రాంతాల్లో నిలిచిపోయాయి. అమెరికా జియాలజికల్ సర్వే అంచనా ప్రకారం.. గత 125 ఏళ్లలో వెనెజువెలాలో సంభవించిన అత్యంత శక్తిమంతమైన భూకంపాలు ఇవే. కాగా తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకు వస్తున్నాయి. పలు దేశాలు సహాయక బృందాలను, వైద్య సిబ్బందిని, అత్యవసర సహాయ సామగ్రిని పంపిస్తున్నాయి.
భారత సైన్యం కూడా 'ఆపరేషన్ అమిస్తాద్' పేరుతో వైద్య బృందాన్ని వెనెజువెలాకు పంపుతోంది.

# ప్రాణహాని ఉన్నా ఈ ఏడాది మా దేశం తిరిగి వెళ్తా

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వెల్లడి

**బెంగ్లాదేశ్:** ఇండియాలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది ఎలాగైనా తన స్వదేశం తిరిగి వెళ్తానని ప్రకటించారు. ఒకవైపు ఆమెకు ప్రాణహాని ఉన్నా, మరణశిక్ష విధించాలని డిమాండ్లతోపాటు ఆమె పార్టీపై నిషేధం ఉన్నా తను మాత్రం ఈ ఏడాది బంగ్లాదేశ్ తిరిగి వెళ్తానని చెప్పారు. ఆమె పార్టీ అవామీ లీగ్ ఈ ఏడాది జూన్ 23న 77 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇండియాలోని ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు వెల్లడించారు. 'నేను బంగ్లాదేశ్ తిరిగి వెళ్లడం నా వ్యక్తిగతమైన లక్ష్యం కోసం కాదు. అది బంగ్లాదేశ్ ప్రజల రాజకీయ ఆకాంక్షల కోసం. అక్కడ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం కోసం. విముక్తి కోసం జరిగిన పోరాట స్ఫూర్తి కోసం. చట్టాన్ని పరిరక్షించేందు కోసం నేను వెళ్తా. నేను అధికారం కోసం రాజకీయాలు చేయను. బంగ్లాదేశ్ ప్రజల సంక్షేమం కోసం, వారి ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం, బంగ్లా జాతిపిత బంగబంధు షేక్ ముజిబర్ రహమాన్ కలలుగన్న సోనార్ బంగ్లాను సాధించడం కోసమే రాజకీయాలు చేస్తా" అన్నారు. తనకు అక్కడి కోర్టు మరణ శిక్ష విధించడంపై కూడా షేక్ హసీనా స్పందించారు. ఆ తీర్పు రాజకీయ ప్రేరేపితం, అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్ న్యాయవ్యవస్థ రాజకీయ వేధింపులు, ప్రతీకార చర్యలకు కేంద్ర బిందువుగా మారిందని హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. తన పార్టీ అయిన అవామీ లీగ్ నేతలపై ప్రతీకార చర్యలు తీసుకుంటూ, నాయకుల్ని లేకుండా చేస్తున్నారని విమర్శించారు. చావుకు తాను భయపడనన్నారు. 1975లోనే తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల్ని కోల్పోయానన్నారు. ఆ తర్వాత తనపై కూడా గ్రెనేడ్ దాడి జరిగిందన్నారు. తనపై ఎన్నో కుట్రలు జరిగాయని, వాటన్నింటినీ దాటుకుని బంగ్లాదేశ్ ప్రజల కోసం నిలబడ్డానని చెప్పారు. ఐదుసార్లు దేశ ప్రజలు తనను ప్రధానిగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. తన జీవితం మొత్తాన్ని బంగ్లాదేశ్ కోసం, అవామీ లీగ్ కోసం ధారపోశానని చెప్పుకొచ్చారు. తనకు ఎదురయ్యే ఇబ్బందులు అన్నింటినీ దాటుకుని బంగ్లాదేశ్ వెళ్తానని షేక్ హసీనా స్పష్టం చేశారు. తన పార్టీ అవామీ లీగ్ ఒక బలమైన రాజకీయ శక్తి అని, త్వరలోనే తిరిగి పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు సందర్భంగా అప్పటి ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి ఇండియా చేరుకున్నారు. రెండేళ్లకుపైగా ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. ఇదే సమయంలో హసీనాను అక్కడి పాలకులు, కోర్టులు దేశం నుంచి బహిష్కరించాయి. ఆమెకు మరణశిక్ష కూడా విధించాయి.